ఎస్వీ గోశాలలో ఘనంగా గోపూజ మహోత్సవం

విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో కనుమ పండుగ సందర్భంగా సోమవారం గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి వేణుగానం, 8 నుండి 9 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వర వేదపాఠశాల విద్యార్థులు వేద పారాయణం జరిపారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి, తులసి పూజ, గొబ్బెమ్మ వేడుక, గజపూజ, అశ్వపూజ, వృషభ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆతరువాత భక్తులకు శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేశారు . సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు అథితులు బహుమతులు పంపిణీ చేశారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి, జేఈవో సదాభార్గవి, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథ రెడ్డి, టీటీడీ గో సంరక్షణ ట్రస్టు సభ్యులు రామ్ సునీల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని సత్యవేడు పార్క్

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పట్టణంలో నూతనంగా నిర్మించిన ఉద్యానవనం ప్రారంభానికి నోచుకోలేక పోతుంది. పట్టణవాసులు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న పార్కు నిర్మాణం పూర్తయి మూడేళ్లు కావస్తున్న ఇంతవరకు రిబ్బన్ కటింగ్ నోచుకోకపోవడంపై విమర్శలు వెల్లువెతుతున్నాయి గత ప్రభుత్వ హయాంలో ఉద్యానవన నిర్మాణానికి ప్రయత్నాలు జరిగినా కార్యరూపం దాల్చలేదు. దీంతో ఉపాధి హామీ పథకంలో పార్కు నిర్మాణం చెప్పడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో 2018లో అప్పట్లో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీగా పనిచేసిన గిరిధర్ చొరవ చూపడంతో ఉపాధి హామీ ఏపీవో భాస్కరయ్య ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆన్లైన్ ద్వారా పంపారు. ఈ క్రమంలో పార్కు నిర్మాణానికి తొమ్మిది లక్షల 98 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో 2019లో సత్యవేడు ఊతుకోట ప్రధాన మార్గంలో వారపు సంత సమీపంలో 90 సెంట్లు స్థల విస్తీర్ణంలో పార్కు నిర్మాణాన్ని అప్పటి సర్పంచ్ ధర్మయ్య చేపట్టారు. పార్క్ స్థలం చుట్టూ బయో ఫెన్సింగ్ వేయడంతోపాటు లోపల గోరింట, ముద్దమందారం వంటి 500 పూల మొక్కలను నాటారు. పార్కు మధ్యలో పచ్చిక బయలు పెంచారు. ఈ పూల చెట్లకు నీరు పార్చడానికి ఇద్దరు తోటపని వారిని మరో ఇద్దరు వాచ్మెన్ లను ఉపాధి హామీ పథకంలో నియమించారు. పూల మొక్కలకు నీరు పార్చడానికి బోర్ నుంచి పైప్ లైన్ వేయడం జరిగింది. ఇంకా వాకర్ వాకింగ్ కోసం పార్క్ చుట్టూ కాంక్రీట్ పనులు జరగడంతోపాటు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. అయితే ఉద్యానవన నిర్మాణం పూర్తయి మూడేళ్లు పూర్తయి గడువు తీరిపోవడంతో ఉపాధి హామీ పథకంలో నియమించిన కూలీలను నిలిపివేసినట్టు సంబంధిత ఉపాధి హామీ ఎపిఓ భాస్కరయ్య చెప్పారు. అయితే సత్యవేడు పార్కు ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోకపోవడంపై స్థానికుల పలువురు అసంతృప్తి వ్యక్త చేస్తున్నారు. దీన్ని ప్రారంభించడానికి సంబంధిత పంచాయతీ అధికారులు చొరవ చూపకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. కానీ ప్రస్తుతం సర్పంచుల పాలన ప్రారంభమై ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికైనా స్థానిక సర్పంచ్ మంజుల రమేష్ దీనిపై స్పందించి సత్యవేడు ఉద్యానవనాన్ని ప్రారంభోత్సవం చేయించడానికి చొరవ చూపడంతో పాటు వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ వాసులు కోరుతున్నారు .

పెద్దిరెడ్డి విమర్శించే స్థాయి బొజ్జల సుధీర్ రెడ్డికి లేదు

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించే స్థాయి టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి లేదని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన స్థాయిని తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఆయన హితవు పలికారు. పార్టీలతో సంబంధం లేకుండా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పనులు చేశారా అని ఆయన ప్రశ్నించారు. 30ఏళ్లు శ్రీకాళహస్తిని పాలించిన బొజ్జల కుటుంబం నిజంగా పనులు చేసి ఉంటే ఇక్కడ పేదలు ఉండేవారు కాదన్నారు. వీరి కుటుంబం ఎన్నికల సమయానికి రావడం ప్రజలను మోసం చేయడం... హైదరాబాదుకి వెళ్ళిపోయి మళ్ళీ వ్యాపారాలు చేసుకొని రూ.వేల కోట్లు సంపాదించడం వీరి దినచర్య అని విమర్శించారు. జన్మభూమి కమిటీ పేర్లతో పేద ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ... కార్యకర్తలు రూ.కోట్లకు కోట్లు సంపాదించేసి శ్రీకాళహస్తిని సర్వనాశనం చేశారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ వలంటీర్ల ద్వారా నేరుగా పేద ప్రజల చేతికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కళ్ళలో ఆనందం చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బొజ్జల సొంత గ్రామమైన ఊరందూరులోని శివాలయానికి కుంభాభిషేకం చేసే దిక్కులేదన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంతంగా శబరిమలై వరకు వెళ్లలేని పేద అయ్యప్ప భక్తుల కోసం సొంతంగా అయ్యప్ప ఆలయాన్ని నిర్మించారన్నారు. అలాగే 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రోడ్లు, డ్రైనేజీలు వేయలేదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన సొంత నియోజకవర్గం కాకపోయినా కుప్పంను అభివృద్ధి బాటలో నిలుపుతున్నారన్నారు. ఎర్రచందనంతో వెంకటేశ్వర స్వామి ఆస్తులను కాజేసిన బొజ్జల సుధీర్ రెడ్డి నేడు పెద్దిరెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రీకాళహస్తిలో వీరప్పన్ వారసుడు ఎవరిని అడిగినా టక్కున బొజ్జల సుధీర్ అని ప్రతి ఒక్కరూ చెప్తారన్నారు. అదే వెంకటేశ్వర స్వామి తల్లి వకుళ మాత ఆలయం నిర్మించిన ఘనత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికే దక్కుతుందన్నారు. ఇసుక మాఫియా గురించి మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ పెద్ద ఇసుక దొంగ అని ఆయన ఆరోపించారు. ఇసుక మాఫియా పేరుతో 2016లో ఏర్పేడు గ్రామం మునగలపాలెం గ్రామస్తులు 16 మందిని కడుపున పెట్టుకున్న సంఘటనను మర్చిపోయారా అని ప్రశ్నించారు. తాను గడపగడపకు వెళ్ళినప్పుడు ఇప్పటికీ ఆ గ్రామస్తులు బాధలు పడుతున్నారన్నారు. వారి ఉసురు పోసుకున్న బొజ్జల సుదీర్ కు తప్పక దేవుడు శిక్ష విధిస్తారన్నారు. అలాగే టిట్కో ఇళ్ల గురించి మాట్లాడుతున్నారని... తెలుగుదేశం హయాంలో కమీషన్లకు కక్కుర్తి పడి పేదలకు ఇచ్చే అపార్ట్మెంట్ ఇళ్లను కూడా పూర్తిగా కాకుండా అడ్డుకున్నారన్నారు. నేడు జగన్ పేదలందరికీ సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో దాదాపు 25 వేల మంది పేదలకు ఇంటి స్థలాలు అందజేశారన్నారు. ప్రభుత్వ స్కూళ్లకు రంగులేస్తునారు అని చెప్తున్నారని... అసలు సుధీర్ రెడ్డికి బుర్ర ఉందా అని ప్రశ్నించారు. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మెచ్చుకునే విధంగా ప్రభుత్వ బడులను రూపురేఖలు మారుస్తున్న జగన్ ను అభినందించడం పోయి విమర్శించడం ఎంత వరకు సబబన్నారు. ఇకపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తే బొజ్జల సుధీర్ రెడ్డి చేసే పనులన్నీ సాక్ష్యాలతో పాటు మీడియా ముందు పెడతామన్నారు. రాజకీయం రాజకీయంగానే చేయాలని... లేనిపోని అబద్ధపు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావని ఆయన హెచ్చరించారు.

అంగరంగ వైభవంగా సిద్దేశ్వర స్వామి

విశాలాంధ్ర- పెళ్లకూరు : మండలంలోని సిరసనంబెదు పంచాయతీ నందు కనుమ పండగ శ్రీ సిద్దేశ్వర స్వామి అంగరంగ వైభవంగా ముస్తాబై కొండ చుట్టూ ప్రత్యక్ష దైవమై చుట్టుపక్కల గ్రామాలకు ప్రసిద్ధిగాంచిన శ్రీ సిద్దేశ్వర స్వామి కనుమ పండుగ రోజు భక్తుల యొక్క కోరికలు తీర్చుట మరియు వారి కోరుకున్న కోరికలను నెరవేర్చి కొత్త జీవితాన్ని ప్రసాదించే సిద్దేశ్వర స్వామిని చుట్టుపక్కల గ్రామస్తులు అక్కడికి తరలివచ్చి సిద్దేశ్వర స్వామి దర్శించుకుని వారి యొక్క కోరికను తీర్చుకో తీర్చుకుని వెళుతూ ఉంటారని అక్కడ దేవాలయ పూజారి చెప్పడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీ సిద్దేశ్వర స్వామి కనుమ పండుగ రోజు అంగరంగ వైభవంగా ముస్తాబయి చుట్టుపక్కల గ్రామస్తులను అలరించడం జరుగుతుంది. అక్కడ ప్రజలు సిద్దేశ్వర స్వామిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించుకొని వారి కోరుకులను సమర్పించుకుని కొత్త జీవితాలు ప్రసాదించాలని సిద్దేశ్వర స్వామి కోరుకోవడం జరుగుతుంది. శిరసంబేదు గ్రామపంచాయతీ నందు శ్రీ సిద్దేశ్వర స్వామి కొండపైన నిలిచి ఉన్నాడు. చుట్టుపక్కల గ్రామస్తులు సిద్దేశ్వర స్వామి దర్శనం కోసం వేలాది భక్తులు పోటీకి రావడం జరుగుతుంది.

తిరుమల శ్రీవారి ఆలయంలో ఘనంగా "కాకబలి"

విశాలాంధ్ర - తిరుమల: శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ప్రతి ఏడాది కనుమ పండుగను పురస్కరించుకుని ఉదయాత్పూర్వం నిర్వహించే "కాకబలి" కార్యక్రమం సోమవారం వైదికోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా అర్చక స్వాములు పసుపు, కుంకుమ వేరువేరుగా కలిపిన అన్నాన్ని ఆనంద నిలయం విమాన వేంకటేశ్వరస్వామివారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సకల దేవతలారా రారండి

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

వైభవంగా కైలాసగిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వచ్చే నెల 13 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలంటూ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళ హస్తీశ్వర స్వామి సోమవారం సకల దేవతా గణాలు, మునులకు ఆహ్వానం పలికారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సకల దేవతా గణాలను ఆహ్వానించడానికి ప్రతి యేటా కనుమ పండుగ రోజున శివ పార్వతులు కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా శివ పార్వతులు కైలాసగిరి ప్రదక్షిణ చేశారు. గిరి ప్రదక్షిణకు ఉభయదారులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కైలాసగిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా మొదట జ్ఞానప్ర సూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఉత్సవమూర్తులను అలంకార మండపంలో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 7.20గంటల ప్రాంతంలో స్వామి అమ్మ వార్లు ఆలయం నుంచి చప్పరంపై అధిష్టించి మంగళ వాయి ద్యాలు, మేళ తాళాల మధ్య కైలాసగిరి ప్రదక్షిణకు బయలు దేరారు. వీరిని వందలాది భక్తజనం అనుసరించారు. ఆలయం నుంచి బయట వచ్చిన స్వామి అమవార్లు రాజగోపురం గుండా తేరువీధిలోకి ప్రవేశించారు. ఆ తరువాత నెహ్రూవీధి, నగరివీధి గుండా భేరివారి మండం వద్దకు చేరుకున్నారు. భేరివారి మండపం వద్ద భేరి కులస్థులు అందజేసిన నాగవల్లిని అర్చకులు అమ్మవారికి ధరింప చేశారు. అక్కడ నుంచి స్వామి అమ్మవార్లు జయరామరావువీధి, వీంఎంసీ కూడలి, పురపాలక సంఘం కార్యాలయం, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, తెలుగు గంగ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కైలాసగిరి కాలనీ మీదుగా దేవుని బాటలోకి ప్రవేశించారు. రాజీవ్ నగర్ మీదుగా రామాపురం రిజర్వాయరు వద్ద ఉన్న అంజూరు మండపం చేరు కున్న స్వామి అమ్మవార్లు అక్కడ కొద్దిసేపు విశ్రమించారు. అనంతరం రామాపురం, వేడాం, తుఫాను సెంటరు మీదుగా శుకబ్రహ్మాశ్రమ సమీపంలోని ఎదురు సేవా మండపానికి చేరుకున్నారు. ఎదురు సేవా మండపంలో స్వామి అమ్మవార్లు కొద్దిసేపు విశ్రమించారు. ఎదురు సేవా మండపం వద్ద స్వామి అమ్మవార్లకు ఆలయ అధికారులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అక్కడే స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎదురుసేవా మండ పం వద్దకు స్వామి అమ్మ వార్లు చేరిన సమయంలో స్వర్ణముఖీనదీ తీరంలో భక్తులు ఆట పాటలతో అలరించారు. ఎదురు సేవా మండపంలో కొంత సేపు విశ్రమిం చిన తరువాత స్వామి అమ్మ వార్లు మంగళ వాయి ద్యాలు, మేళ తాళాల మధ్య ప్రధాన ఆల యానికి చేరుకు న్నారు. స్వామి అమ్మ వార్లు ఆలయం చేరుకునే సరికి రాత్రి సుమారు 7గంటలు అయి ంది. కాగా కైలాసగిరి ప్రదక్షిణ సందర్భంగా స్వామి అమ్మవార్ల వెంట వెళ్లిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు ఆలయ అధికా రులు సమకూర్చారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తి శాసనస భ్యులు బియ్యపు మధుసూ దనరెడ్డి, ఆర్డీవో రామారావు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, ఆలయ ఏసీ మల్లికార్జునరావు, ఏఈవో సతీష్ మల్లిక్, ఆలయ తనిఖీదారు హరి బాబు యాదవ్, వెంకట ముని, దేవస్థాన ప్రధా న అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, అర్చకులు గోవింద శర్మ, మారుతి శర్మ, చరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతకు రూ. 10116 రన్నర్‌కు రూ. 5016 లు బహుకరించిన ఎస్ ఎస్ ఆర్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన శ్రీకాళహస్తి పట్టణంలోని జడ్పీ బాలుర హైస్కూల్ నందు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ సోమవారం అట్టహాసంగా ముగిశాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన జట్టుకు ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ ఎస్ ఆర్) రూ. 10116 రూపాయలను రన్నర్ గా నిలిచిన చెట్టుకు రూ.5016 రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. ఈసందర్భంగా సామాను శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పండుగ సమయాల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా క్రీడల అభివృద్ధికి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. అనంతరం సామాను శ్రీధర్ రెడ్డిని క్రీడాకారులు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా క్రీడాకారులకు సందర్శకులకు సామాను శ్రీధర్ రెడ్డి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ అభిమానులు, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల : ధనుర్మాసం శనివారం ముగియడంతో ఆదివారం ఉదయం నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభమైంది. గత ఏడాది డిసెంబరు 16వ తేదీ సాయంత్రం నుండి ధనుర్మాస ఘడియలు ప్రారంభం కావడంతో డిసెంబరు 17వ తేదీ నుంచి శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పాసుర పారాయణం కొనసాగింది. అయితే జనవరి 14వ తేదీ ధనుర్మాస ఘడియలు పూర్తికావడంతో, జనవరి 15వ తేదీ నుండి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభమైంది .

పేద ప్రజలకు కె.ఆర్ ట్రస్ట్ ద్వారా చీరలు పంపిణీ చేస్తున్న కళ్యాణ్ రెడ్డి

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని శిరసానంబేడు గ్రామపంచాయతీలో కేఆర్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు చీరలు మరియు లుంగీలు మరియు దుప్పట్లో మరియు స్వీట్ ట్రస్ట్ ద్వారా అక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు అందించడం జరిగింది. కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యనైనా సులువుగా పరిష్కారం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని పేదవారు కోసమే ఎంత కష్టమైనా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియ జేశారు. మా గ్రామంలో కాకుండా ఇతర గ్రామంలో కూడా నా అవసరం వస్తే నా వంతు కృషి చేస్తానని కళ్యాణ్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలూరు మురళీకృష్ణ రెడ్డి మరియు ఏలూరు హరిబాబు రెడ్డి, శిరసునం భేటీ చిన్నబయ్య, కృష్ణయ్య, సరసనం భేటీ వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆదినారాయణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని విఘ్నేశ్వరపురంలో నివాసమున్న ఓ కుటుంబంలో బాలికకు ఆరోగ్యం బాగలేక ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆ నిరుపేద కుటుంబం చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక టీవీ 5 విలేకరి చావు బతుకుల నడుమ ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న లక్ష్మీ ఫోటోలు, బాధితురాలి కుటుంబ సభ్యుల మొబైల్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలను సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. మానవత్వంతో దయార్ద హృదయులు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. ఆ వీడియో, వివరాలను చూసి ఆది చికెన్ సెంటర్ అధినేత సుంకర ఆదినారాయణ చలించిపోయారు. వెంటనే ఇబ్బందిలో ఉన్న వారితో ఫోన్ లో మాట్లాడారు. తన వంతు సహాయంగా ఇరవై వేల రూపాయలు ఫోన్ పే నుండి బాధిత కుటుంబానికి పంపించారు. తన స్నేహితులతో కూడా చర్చించి మరింత ఆర్థిక సహాయం అందిస్తానని ఆదినారాయణ తెలిపారు. ఆది అందించిన ఆర్థిక సాయం విషయాన్ని సీనియర్ పాత్రికేయుడు రసూల్ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. ఆదినారాయణ చేసిన సాయానికి నెటిజన్లు, సిటిజన్లు అభినందనల జల్లులు కురిపిస్తున్నారు. మరింతమంది దాతలు లక్ష్మి చికిత్సకు ముందుకొచ్చి ఆదుకోవాల్సి ఉంది.

వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు, శిరీషమ్మ దంపతుల చేతుల మీదుగా గూడూరు పట్టణం వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఏర్పటై ఉన్న శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, వికలాంగులకు సంక్రాతి, కనుమ పండుగలను పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి రామయ్య నాయుడు, బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో హోమ మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల: లోక కళ్యాణార్థం తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం హోమ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. జనవరి 16 నుంచి 21వ తేదీ వరకు ఆరు రోజులపాటు ప్రత్యేక హోమ మహోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే. గణపతి పూజతో హోమ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. పుణ్యాహవాచనం, దేవతా అనుజ్ఞ, మహాగణపతి కలశ స్థాపన, మహాగణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. జనవరి 17వ తేదీ శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం, జనవరి 18న శ్రీ దుర్గ, శ్రీ లక్ష్మీ, శ్రీ సరస్వతి అమ్మవార్ల హోమం, జనవరి 19న శ్రీ నవగ్రహ హోమం నిర్వహిస్తారు. జనవరి 20న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, జనవరి 21న శ్రీ రుద్ర , శ్రీ మృత్యుంజయ స్వామి వారి హోమాలు నిర్వహించనున్నారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు నిర్వహిస్తున్న హోమ మహోత్సవాల్లో చైర్మన్ దంపతులతో పాటు, సివిఎస్వో నరసింహ కిషోర్, డిప్యూటి ఈవో దేవేంద్ర బాబు, ఎఈవో పార్థ సారధి పాల్గొన్నారు.

ఎంబిసి వద్ద మినీ అన్నదానం కాంప్లెక్స్

- స్థల పరిశీలన చేసిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల: శ్రీవారి మెట్టు నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఎంబిసి ప్రాంతంలో మినీ అన్నదానం కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన అధికారులతో కలసి శ్రీవారి మెట్టునుంచి భక్తులు తిరుమలకు చేరుకునే ప్రాంతాన్ని పరిశీలించారు. నడచి వచ్చిన పలువురు భక్తులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో మినీ అన్నదానం కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి భూమి చదును చేయాలని, తగిన వసతులు ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదం అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆర్బిసి సెంటర్లోని నివాస గృహాలను పరిశీలించి, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ఆరాధన కేంద్రం నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఆరాధన కేంద్రం నిర్మాణ ప్రాంతంలో ఇంకా మిగిలిఉన్న ఇళ్ళను తొలగించి పార్కింగ్ ప్రాంతంగా తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఆరాధన కేంద్రం నిర్మాణ డిజైన్లు త్వరగా ఖరారు చేసి టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. గో పూజలో పాల్గొన్న చైర్మన్ కనుమ పండుగ సందర్భంగా తిరుమల లోని గోశాలలో సోమవారం నిర్వహించిన గోపూజలో చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. గోమాతకు పూలు, పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. ఎస్టేట్ విభాగం ఒఎస్డీ మల్లిఖార్జున, విజివో బాలిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

చంద్రగిరి ప్రజలకు 'చెవిరెడ్డి' సంక్రాంతి కానుక

- 1.60 లక్షల కుటుంబాలకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర -చంద్రగిరి: ఆపద వచ్చినా ఆనందం వచ్చినా తన నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే చెవిరెడ్డి వంటి ఎమ్మెల్యే దొరకడం చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆర్థిక ఇబ్బందులు వల్ల పండుగ జరుపుకోలేని పేదలకు అన్నీ తానై సంతోషాన్ని పంచడం కరోనా వంటి కష్టం వచ్చినా వరదలు వచ్చినా అనారోగ్యం పాలైనా అందరికీ నేనున్నాను అన్న ధైర్యం కల్పించే చెవిరెడ్డి నిజంగా ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి తన ప్రజలను కుటుంబం కంటే ఎక్కువగా ప్రేమించటం ఆయనకు మాత్రమే సాధ్యమని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని నారాయణీ గార్డెన్స్‌లో ఇంటింటికీ బట్టలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి చంద్రగిరిలో కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా కానుకలు పంపిస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తన నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తూ ప్రజలకు జవాబు దారీగా వ్యవహరించే చెవిరెడ్డికి భగవంతుని ఆశీస్సులు నిత్యం కలగాలని ఆకాంక్షించారు. 1.60 లక్షల కుటుంబాలకు కానుక పంపిణీ చేసినట్లు చెవిరెడ్డి తెలిపారు. తన సంపాదనలో 70 శాతం చంద్రగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నాను.. అదే నాకు ఆత్మ సంతృప్తి కలిగిస్తోంది అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు. కష్టాలు వచ్చినపుడు మాత్రమే కాదు ఆనందంలో కూడా భాగస్వామ్యం కావాలని కానుకలు పంపుతున్నాను వెల్లడిం చారు. ముఖ్యమంత్రి జగనన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరికీ కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీల కు అతీతంగా పల్లెల్లో అభివృద్ధి పనులు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు వివరించారు. చివరగా టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేతులు మీదుగా బట్టలు పంపిణీ చేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

పండగలు ఐక్యతను చాటుతాయి: ఎమ్మెల్యే శ్రీనివాసులు

విశాలాంధ్ర - చిత్తూరు: పండగలు ఐక్యతను చాటుతాయని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు సంక్రాంతి సందర్భంగా సోమవారం చిత్తూరు నగరంలోని కట్టమంచి చెరువు వద్ద నున్న వివేకానంద ఉద్యానవనం లో గాలిపటాలు ఎగిరేసే పండుగ ను చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు,నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మన పండుగలే మన ఐక్యం ను చాటుతాయని, మనందరి మధ్య బంధాలను పెంచి ,మనకు సంతోషం కలిగిస్తాయని,ఇలా చిత్తూరు లో సామూహికంగా గాలిపటాలు ఎగరేసే కైట్ ఫెస్టివల్ ను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వివేకానంద ఫౌండేషన్ అధ్యక్షుడు జయకుమార్ మాట్లాడుతూ చిత్తూరు యువత కైట్ ఫెస్టివల్, యూత్ ఫెస్టివల్ లాంటి వాటి ద్వారా సమాజసేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కైట్ ఫెస్టివల్ లో వందలాది మంది ఉత్సాహంగా పాల్గొని గాలిపటాలు ఎగరేసే సంతోషం గా గడిపారు. ఈకార్యక్రమంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాధవరెడ్డి వివేకానంద ఫౌండేషన్ సభ్యులు శరశ్చంద్రశేఖర్,దరణి,వేలు, హేమంత్,పురప్రముఖులు ఆరణి కవిత,ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు శివ, రమేష్,ఇతర అనేక సంఘాలు ప్రతినిదులు పిల్లలు, యువకులు,మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లులు అని కార్వేటినగరం గ్రామ సర్పంచ్ ధనంజయవర్మ పేర్కొన్నారు. కార్వేటి నగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధి వీధిలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కనుమ పండుగ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్టియు రాష్ట్ర నేతలు గాజుల నాగేశ్వరరావు, హేమచంద్ర రెడ్డి మాట్లాడుతూ రంగవల్లులు ఒక కళా అన్నారు .భావవ్యక్తీకరణకు సందేశాత్మకంగా కూడా రంగవల్లులు ద్వారా వెల్లడించగల నైపుణ్యం ప్రదర్శించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ ధంక హమీద్ భాష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించలసిన అవసరం ఉందన్నారు .ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతి మర్రి తులసిరామ్ సి ఐ పీలేరు రూరల్, రెండో బహుమతి దేవయ్య టీచర్ ,మూడవ బహుమతి హేమచంద్ర రెడ్డి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు నాగేంద్ర రాజు ,రంజిత్ కుమార్ విజేతలకు అందజేశారు. మొదటి బహుమతి ఎం కోమల రెండో బహుమతి జ్యోతి మూడో బహుమతి యశస్విని పొందారు .ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు,యువరాజు,ఆటు కారుచంద్రశేఖర్ ,పయని,సుబ్రమణ్యం సర్దార్ ,శేఖర్ ,విజయ్ కుమార్ పిళ్ళై మునిరాజా ,డెలిలా లక్ష్మి,కృష్ణవేణి,,తదితరులు పాల్గొన్నారు.ముగ్గులను పరిశీలిస్తున్న ఎస్ టి యు నాయకులు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన రవి కుమార్ కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని టిడిపి జీడి నెల్లూరు నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ తోటి రవికుమార్ కుటుంబ సభ్యులు ఝాన్సీ, చందన, లోహిత్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వృద్ధులంటే తమ తల్లిదండ్రులతో సమానమని పేర్కొన్నారు. తాను ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ వారికి అవసరమైన ఆర్థిక సహాయము అందిస్తామన్నారు. వృద్ధులతో ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో తన చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు అనంతరం పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. వీటి విలువ 15 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు 30 మంది పాల్గొన్నారు. వీరి వెంట టిడిపి సీనియర్ నాయకుడు కే వాసుదేవరెడ్డి, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చందాని, మండల ఉపాధ్యక్షుడు సోము, సుందరం, వృద్ధులు పాల్గొన్నారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకుడు

నేడు క్రికెట్ మెగా గ్రాండ్ ఫైనల్‌కు ఇరుజట్లు

విశాలాంధ్ర - రామకుప్పం : జెపీ వెల్నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల మూడవ తేదీ నుండి శాంతిపురం .మండల కేంద్రంలో ని టేలర్ హైస్కూల్ ఆవరణలో నిరంత రాయంగా నిర్వహిస్తున్న క్రికెట్ మెగా టోర్నమెంట్ కు 32 జట్లు పాల్గొన్నాయి ఇందులో భాగంగా సోమవారం మెగా గ్రాండ్ సెమీ ఫైనల్ లో అర్హత సాధించిన హరి ఎలెవన్ తో ట్రోఫీ ఫైటర్స్ తలపడనున్నాయని టోర్నమెంట్ నిర్వాహకులు జేపీ వెల్నెస్ ఫౌండర్ జయప్రకాష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ మొదటి బహుమతి 30 వేల రూపాయలు రెండవ బహుమతి 20 వేల రూపాయలును బహూకరించ నున్నట్లు తెలిపారు అదేవిధంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శరీర ధృఢత్వం కలిగిస్తాయని యువకులకు ప్రోత్సాహం కలిగించేందుకు తన సొంత ఖర్చులతో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహించి వారిలో ఆత్మస్థైర్యం నింపడానికి తన వంతు కృషి చేస్తానని జేపీ వెల్నెస్ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ తెలిపారు.

చంద్రబాబు తో కలిసి జన్మదిన వేడుకలు చేసుకున్న గిరిధర్ బాబు

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ ట్రెజరర్ ఆయన జన్మదిన సందర్భంగా తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షమం లో నారావారి పల్లెలో కేకు ని కట్ చేసి సంబరం చేసుకోవడం జరిగింది. యువనేత గిరిధర్ బాబు కు చంద్రబాబునాయుడు స్వయంగా తినిపించడం జరిగింది . అదేవిదంగా గిరిధర్ బాబు వారి అన్న కె ఎస్ కరుణాకర్ వివాహానికి రావాలని ఆహ్వాన పత్రిక ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం తెదేపా నేతలు మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపిటిసి శుభ వేణుగోపాల్ , నడుమూరు సర్పంచ్ జెకె సంతోష్ , కుప్పం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

కనుమ సంబరాల్లో గ్రామీణ యువత

ఎడ్లను అలంకరించి వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పేయన్నగారి పల్లెల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గత రెండు రోజుల పాటు బోగి, మకర సంక్రాంతి పండుగను ఇంటిల్ల పాది జరుపుకున్న గ్రామీణ యువత సోమవారం పశువుల పండుగను అత్యంత ఉల్లసంగా జరుపు కున్నారు. ఉదయాన్నే తమ పాడి పశువులను అలంకరించి రంగు రంగుల దారాన్ని కట్టి అలంకరించారు. ఐరాల మండల పరిధిలోని పేయన్నాగారి పల్లె లో పశువుల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని, ఇతర ప్రాంతాల నుంచి యువకులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కనుమ వేడుకల్లో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

పెద్దపంజాణి-విశాలాంధ్ర: తమ స్వగ్రామమైన పెద్దపంజాణి మండలంలోని కెలవతి గ్రామంలో మాజీ మంత్రివర్యులు ఎస్.అమరనాథ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి కనుమ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవులకు తమ ఇంట్లో పూజలు చేపట్టారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా గోవులను గ్రామం చుట్టూ కలియదిప్పి గ్రామస్తులతో కలిసి కనుమ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రెడ్డి, ఆర్ బి సి కుట్టి, పగడాల ప్రవీణ్, శ్రీనివాసులు, గిరి,నదీమ్,తదితరులు పాల్గొన్నారు.

మండలంలో సందడి చేసిన సినీ హీరో సప్తగిరి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం తెల్లగుండ్లపల్లి సమీపంలోని సంక్రాంతి, కనుమ సందర్భంగా గత రెండు రోజుల్లో నుంచి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఇందులో భాగంగా సోమవారం ప్రముఖ హీరో సప్తగిరి క్రికెట్ ఆడి కాసేపు క్రికెట్ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు తో సంతోషంగా ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. తన స్వగ్రామం అయిన నాంపల్లి గ్రామస్తులను కలిసి అనంతరం దివిటి వారి పల్లి, ఐరాల గ్రామానికి వెళ్లి తన ఆత్మీయ లతో కలిశారు.

పలమనేరు క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా పి పి ఎల్

పలమనేరు-విశాలాంధ్ర : పలమనేరు డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో పలమనేరు పి ఎల్ టీం విజేతగా నిలిచింది పలమనేరు నియోజకవర్గ పరిధిలోని 24 టీంలు క్రికెట్ పోటీలలో సోమవారం జరిగిన సెమీ ఫైనల్లో గెలుపొందారు. అలాగే ఫైనల్ కూడా సోమవారమే జరగడంతో పలమనేరు పి పి ఎల్ టీం విజేతగా నిలిచింది. ఇందులో ప్రతిభ కనబరిచిన సుబ్రహ్మణ్యం,టి పి ఎల్ టీం కెప్టెన్ ధీరజ్, ట్రోఫీని అందించారు ,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా విజేతలకు బహుమతులు అందించారు.

ముంబై మారథాన్ లో మెరిసిన ఎస్ఐ రామకృష్ణ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్న రామకృష్ణ మారథాన్ లో తన ప్రతిభను చూపించారు. ఆదివారం ముంబైలో జరిగిన టాటా గ్రూప్ మారథాన్ ను 4.19 గం. సమయంలో పూర్తి చేసి సత్తా చాటారు. మొత్తం 42.2 దూరాన్ని రామకృష్ణ .. 4.19 గంటల్లో పూర్తి చేశారు. స్వతహాగా బ్యాడ్మింటన్ క్రీడతో పాటు దేశంలో మారథాన్ ఎక్కడ జరిగిన పాల్గొనే రామకృష్ణ .. తొలిసారిగా సంపూర్ణ మారథాన్లో పాల్గొని విజయాన్ని అందుకున్నారు ఈ ఫీట్ సాధించినందుకు ఎస్ఐ రామకృష్ణ ను చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస మూర్తి , సిఐ మద్దయ్య ఆచారి ప్రత్యేకంగా అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - రేణిగుంట : గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మొలగమూడిలో చోటు చేసుకుంది. రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీసు స్టేషన్ పరిది మొలగమూడిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని గాజులమండ్యాం పోలీసులు తెలిపారు. గాజుల మండ్యం ఎస్సై ధర్మారెడ్డి తెలిపిన వివరాల మేరకు పుత్తూరు - తిరుపతి జాతీయ రహదారి మొలగమూడి గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 40 నుండి 45 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు. మృతుడి శరీరంపై పచ్చ రంగు షర్టు ఎరుపు రంగు నిక్కర్ ధరించి ఉన్నాడన్నారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు గాజులమండ్యం పోలీసులకు తెలపాలని అన్నారు. గాజులమండ్యం ఎస్సై ధర్మారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'మానవత్వం' మరుస్తున్నారు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : కుయ్ కుయ్ మనే 108 వాహనం. ఈ పేరు వింటే టక్కున గుర్తొచ్చేది మానవత్వం. అందులో పనిచేసే సిబ్బంది వృత్తి పట్ల అంకితభావంతో..బాధితుల పట్ల సేవా తత్పరతతో..ప్రమాద ఘటనల వద్ద మానవత్వంతో వ్యవహరిస్తుంటారు. అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రికగా పురుడుపోసుకున్న ఈ పథకం అందులో పనిచేసే సిబ్బంది అంకితం భావం మూలానా నేటికీ వేనోళ్ల చేత జేజేలు కొట్టించుకుంటోంది. అయితే కొంతమంది 108 సిబ్బంది వ్యవహార శైలి కారణంగా మానవత్వానికి మారుపేరైన ఆ పథకం ప్రతిష్ట మసకబారిపోయే ప్రమాదం ఏర్పడుతోంది. ఇటీవల శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వద్ద జరిగిన సంఘటనఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది. బాదితుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే.. శ్రీకాళహస్తి మండలం దొడ్లమిట్ట గ్రామానికి చెందిన శివకుమార్ భార్య భవానీని రెండో కాన్పు నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి ఈ నెల 12వ తేదీ రాత్రి తీసుకొచ్చారు. అయితే ఆమెకు కాన్పు కష్టం కావడంతో వైద్యులు 13వ తేదీ ఉదయం తిరుపతికి రెఫర్ చేశారు. అదే రోజు, అదే సమయంలో మరో గర్భిణి కాన్పు కష్టం ఉండడంతో వైద్యులు తిరుపతికి రిఫర్. ఈ ఇద్దరు గర్భిణీలను తీసుకెళ్లేందుకు రెండు 108 వాహనాలు ఆస్పత్రికి రావలసి ఉంది. అయితే భవానీ కోసం కాకుండా మరో గర్భిణీ కోసం 108 వాహనాన్ని సిద్ధంగా ఉంచారు. ఈ క్రమంలో ఆమెకు ఆసుపత్రిలోనే ప్రసవం కావడంతో భావానీని అందులో తీసుకెళ్లాలనీ, ఇప్పటికీ చాలా ఆలస్యమైందనీ ఆమె బంధువులు 108 సిబ్బంది కాళ్ళా వెళ్ళా పడ్డారు. వైద్యులు తమకూ రెఫర్ లెటర్ ఇచ్చారనీ, ఉమ్మనీరు మరింతగా పోతే తల్లీ బిడ్డకు ప్రాణపాయం ఉందంటూ బ్రతిమాలాడారు. అయినా వినని 108 సిబ్బంది కేవీబీపురం కేసుందంటూ వెళ్లిపోయారు. ఈ క్రమంలో మరో రెండు గంటల సమయం అనంతరం మరో 108 వాహనం వచ్చి భవానీని తిరుపతికి తీసుకెళ్లడం జరిగింది. అత్యవసర పరిస్థితిలో ఆ మహిళను తిరుపతికి తీసుకెళ్లే అవకాశం ఉన్నా కానీ 108 సిబ్బంది మానవత్వం మరిచి వ్యవహరించారన్న విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉంటే సుదూర ప్రయాణాలు, డెలివరీ కేసులు తీసుకెళ్ళేందుకు కొంతమంది 108 సిబ్బంది విముఖత చూపుతున్నారని తెలిసింది. ఈ క్రమంలో వారు అలాంటి కేసులనుంచి తప్పించుకునేందుకు తమ వారిచేత ఫేక్ కాల్స్ తీసుకుని విధులను విస్మరిస్తున్నారన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇటీవల ఓ కేసు నిమిత్తం వెళ్తున్న 108 వాహనం రాజీవ్ నగర్ వద్ద రోడ్డు ప్రమాదలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉన్న ఇద్దరు వ్యక్తులను చూసి మానవత్వంతో కాపాడిన సంఘటన అందరికీ గుర్తుంది. అలాంటి సంస్థలో పనిచేస్తున్న కొందరు తమ స్వార్థాన్ని వీడి మానవత్వంతో వ్యవహరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలో ఆదివారం నాడు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది కడప గుంట గ్రామానికి చెందిన నాగరాజు .ధర్మ ఇద్దరూ ద్విచక్ర వాహనంపై చిత్తూరు వైపు వెళుతుండగా వేల్కూరు మిట్ట మలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం అతి వేగంగా రావడంతో ధర్మ తన వాహనాన్ని అదుపు చేయలేక వాహనాన్ని ఢీకొట్టడంతో వెనుక కూర్చుని ఉన్న నాగరాజు క్రింద పడడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా గంగమ్మ పూజ

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు : మండలంలోని పాత వెంకటాపురం గ్రామానికి చెందిన గంగమ్మ దేవస్థానం నందు సోమవారం నాడు గంగమ్మకు పూజలు వైభవంగా నిర్వహించారు అదేవిధంగా ఉదయం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో పూజలు చేసి పొంగళ్ళు పెట్టి తీర్థప్రసాదాలు అందించారు తర్వాత సాయంత్రం విద్యుత్ దీపాల మధ్య అభిషేకాలు హారతులతో అమ్మవారిని అభిషేకించారు ఈ పూజా కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వృద్ధులకు యువత అన్నధానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: చిన్ననాటి స్నేహితులు ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ధనంజయ వర్మ మాట్లాడుతూ ఉద్యోగ రీత్య పలు పట్టణాల్లో స్థిరపడి సంక్రాంతి పండుగకు స్వగ్రామానికి చేరుకున్న చిన్ననాటి స్నేహితులు నేడు కలసి వృద్ధుల పట్ల ఆప్యాయతతో అన్నదానం చేసి వారితో కలసి సంక్రాంతి పండుగ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా కన్వీనర్ అన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి వృద్ధులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులకు అన్నధానంతో పాటు పళ్ళు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వేలురెడ్డి, దామోధరరెడ్డి,రమేష్, కిషోర్, భూపాల్, పలువురు చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్టు ఎంపిక

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని పాలసముద్రం ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 18వ తేదీ 10 గంటలకు పురుషుల కబడ్డీ జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శులు సి కే మధు టి పద్మావతి తెలిపారు వారు మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నం అనకాపల్లి లో 70వ అంతర్ జిల్లా పోటీలకు పంపబడతారని దీనికి 85 కేజీలు బరువు లోపు ఉన్నవారు అర్హులని వారు తెలిపారు.

చీరలు పంపిణీ

విశాలాంధ్ర - ఐరాల: ఐరాల మండలం ఎం.పైపల్లి పంచాయతీ బలిజపల్లి గ్రామానికి చెందిన బిల్డింగ్ కమిటీ చైర్మన్.ఆదినారాయణ రెడ్డి మనుమరాలు మోక్షశ్రీ పుట్టినరోజు మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగృహం నందు గ్రామస్తులకు మరియు మహిళలకు భోజనం పెట్టి, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి, రాజారెడ్డి,వైఎస్ఆర్ సీపీ నాయకులు మున స్వామి రెడ్డి, సురేష్ తదితరులుపాల్గొన్నారు.

వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని చౌడేపల్లి పలమనేరు రహదారిలో బొట్టోని బావి సమీపంలో కాలవలు వ్యక్తి మృతి చెందడం సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని కాలువలో నుంచి బయటికి తీయగా రెండు రోజులు అయింది అని సమాచారం తెలిపారు ఫోటో ఆధారంగా సమాచారం గ్రూపుల్లో పెట్టడం వల్ల మరణించిన వ్యక్తి జాఫర్ హుస్సేన్ 52 సోమరి పోలీస్ స్టేషన్ ఎదురుగా పండ్ల వ్యాపారం చేసుకుని జీవనం గడిపేవారని బంధువులు తెలిపారు అతని భార్య 10 సంవత్సరాల క్రితం మరణించిందని అతనికి ఒక కుమార్తె ఆ కుమారుడు ఉన్నారని బంధువులు తెలియజేశారు దర్యాప్తు చేపట్టి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

ఈనెల 18న వేమన పద్య పోటీలు

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీన వేమన పద్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు తెలిపారు. స్థానిక కళామందిరంలో ఉదయం 9 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఎక్కువ పద్యాలు చెప్పిన15 మందికి నగదు బహుమతులతోపాటు జ్ఞాపిక ప్రశంస పత్రంఅందిస్తామన్నారు. పాల్గొన్న వారందరికీ జ్ఞాపిక ప్రశంస పత్రంఅందిస్తామన్నారు. 100కు పైగా వేమన శతక పద్యాలు చెప్పగలిగే పిల్లలు పాల్గొన వచ్చునన్నారు.

కోడెగిత్తల జోరు- యువకుల బేజారు

జల్లికట్టులో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే - రంగంపేటలో జల్లికట్టు సంబరాలు
జనసంద్రంగా మారిన రంగంపేట - పలువురి యువకులకు స్వల్ప గాయాలు

పలువురి యువకులకు గాయాలైయ్యాయి.

విశాలాంధ్ర -చంద్రగిరి : జల్లికట్టు అంటే జిల్లాలో మొట్టమొదటగా అం దరికీ రంగంపేట గుర్తిస్తుంది. రంగం పేట లో నిర్వహించే జల్లికట్టుకు అం తటి ప్రాధాన్యత ఉంది. ఈ జల్లికట్టును తిలకించే ందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా ప్రజలు వస్తారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగం గా మూడవరోజు రంగంపేటలో జల్లి కట్టు నిర్వహించడం ఆనవాయితీ. చంద్రగిరి మండలం రంగంపేట గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పోలీసుల ఆదేశాలు లెక్క చేయకుండా అత్యంత వైభవంగా గ్రామంలో జల్లికట్టు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు అనేక ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హాజరై య్యారు. పండుగను తిలకించేందు చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చూట్టు ప్రకల గ్రామాల నుంచి గ్రామ స్తులు పెద్ద ఎత్తున పశువులను తీసుకువచ్చారు. పశు వులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహంగా గ్రామ యువకులు పశు వులను యువకులపై వదలి పెట్టారు. పశువులను నిలు వరించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో కొంతమంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొని పశువులు యువకులను తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యాజమానులు పశువులకు జేజేలు చెప్పారు. నిలువరించేందుకు విశ్వ ప్రయత్నం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పశువులను నిలువరించేందుకు పలువురు యువకులు విశ్వ ప్రయత్నం చేశారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకోవాలని ఉత్సాహంతో పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న విలువైన బహుమతులను లాక్కునే ప్రయత్నం చేశారు. అనేక పశువులు యువకులను తోసుకుంటూ ముందుకు పరుగులు పెట్టగా యువకులు సైతం పశువులను వదలకుండా వాటి వెంట పరుగులు తీస్తూ కొన్ని పశువులను నిలువరించ గలిగారు. వాటికున్న బహుమతులను లాక్కొని కేరింతలు కొడుతూ విజయగర్వంతో చిందులు వేశారు. జల్లికట్టులో గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలించి గ్రామస్తులు చికిత్స చేయించారు. అన్నదానం జల్లికట్టు సందర్భంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన అశేష జన వాహిని రంగంపేట గ్రామానికి రాగా గ్రామస్థులు,పులిహోర ప్యాకెట్ లను, బిర్యానీ ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్ లను అందజేసి ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయానికి సహకరించండి..
ఎ.రంగంపేట జల్లికట్టులో పోలీసులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి సూచన:
చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలో సోమవారం జరిగిన జల్లికట్టు ప్రారంభంకు ముందు ఎమ్మెల్యే చెవిరెడ్డి గ్రామానికి చేరుకుని గ్రామ పెద్దలతో ఏర్పాట్లుపై ఆరా తీశారు. గ్రామ దేవతలకు నమస్కరించిన ఆయన భద్రత పరంగా పోలీసులు తీసుకున్న చర్యలపై చర్చించారు. అనంతరం జల్లికట్టు తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అశేష జన వాహినికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. తమ అభిమాన నేత ఎమ్మెల్యే చెవిరెడ్డి జనం మద్య నడుస్తూ వెళ్ళ డంతో పలువురు వయో వృద్దులు ఆత్మీయంగా ఆలింగనం చేసుకు న్నారు. అలాగే గ్రామంలోని యువత చెవిరెడ్డిని భుజాలపైకి ఎత్తుకుని జేజేలు కొడుతూ కేరింతలు పెట్టారు. పలుచోట్ల ఎద్లకు వైసీపీ రం గులు, నేతల చిత్రాలతో కూడిన పలకలు, జెండాలు కట్టి జనం మద్యకు వదలడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం జలి కట్టు జరిగే ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి పోలీసులకు పలు సూచనలు చేశారు. తాతల కాలం నుంచి జరిగే జల్లికట్టు సంప్రదాయానికి సహకరించాలని, అలాగని సంప్రదాయం ముసుగులో గొడవలకు దిగితే సహించ వద్దన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



రంగంపేటలో ఉద్రిక్తత - టెన్షన్ పడిన పోలీసులు

- చంద్రబాబు కాన్వాయ్‌ని ఆపిన ప్రజలు

విశాలాంధ్ర -చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరుగు ప్రయాణ ములు నారావారిపల్లి నుంచి పీలేరుకు బయలుదేరారు.ఈ క్రమంలో నారావారిపల్లి నుంచి రంగం పేట మీదుగా వెళ్లాల్సి ఉంది. చంద్రబాబు కాన్వాయ్ వెళుతున్న సమయములో జల్లికట్టుకు వచ్చిన ప్రజలు చంద్రబాబు కాన్వాయని ఆపేశారు. జై చంద్రబాబు, జై లోకేష్ జై తెలుగుదేశం అంటూ పలువురు నినాదాలు చేశారు. చంద్రబాబు కాన్వాయ్ నుంచి కిందికి దిగి అందరికీ అభివాదం తెలి పారు. పలువురిని పలకరించారు. ఈ సమయంలో పోలీసులు ఏమి జరుగుతుందో ఏమో అని టెన్షన్ పడ్డారు. ఉద్రిక్త పరిస్థితి నెలకొంటుందని భయపడ్డారు. అయితే చంద్రబాబు కాన్వాయ్ ప్రజలకు అభివాదం తెలుపుకుంటూ ముందుకు పోయింది. పలువురు ప్రజలు చంద్రబాబుకు అభివాదం తెలిపారు. ఇటువంటి సమస్య లేకుండా చంద్రగిరి మండలం రంగంపేటలో చంద్రబాబు కాన్వాయ్ వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్

- అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు 5వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చిట్టమూరు : అనారోగ్యంతో బాధపడుతున్న పేద మహిళలకు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.మండల పరిధిలోని మల్లాం వల్లిపు రంలో గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ మందులు కొనుగోలు చేయుటకు కూడా ఇబ్బంది పడుతున్న నలజాము మంజు లమ్మ కుటుంబానికి ఆదివారం సంక్రాంతి పర్వదినాన మం దులు ఖర్చు నిమిత్తం వివేకనంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా,ఉపాధ్యక్షులు ఆశా శ్రీనివా సులు చేతుల మీదుగా 5వేల రూపాయలు నగదును ఆర్థిక సాయం అందించరు.ఈ కార్యక్ర మంలో వివేకనంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసరెడ్డి,వినోద్ రెడ్డి,మురళి, నాగరాజు, వెంకటేష్,-దినేష్,సుబ్రహ్మణ్యం,నవీన్,గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్కమనేని కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా, వెంకటగిరి పట్టణానికి చెందిన. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది, లక్కమనేని కోటేశ్వరరావు 53వ జన్మదిన వేడుకలు వెంకటగిరి పట్టణం, పాత బస్టాండ్ సెంటర్లోని ఫంక్షన్ హాల్ లో 16 జనవరి 2023 సోమవారం కులమతా లకు రాజకీయాలకు అతీతంగా ఆయన అనుచరులు అభిమానులు శ్రేయోభిలాషులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య ఆహ్వానితు లుగాఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ మాజీ ఆర్థిక శాఖా మాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు.శ్రీ.ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. పోలేరమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అభిమానులతో నడిచి వెళ్లారు డబ్బులతో బాణసంచా కాల్చి అభిమానులు తన అభిమానాన్ని చాటుకున్నారు అన్ని పార్టీలకు చెందిన నాయకులు స్నేహితులు న్యాయవాదులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో అభిమానంతో చూపించిన తన మిత్రులకు ఎం తో రుణపడి ఉంటాను అని తెలిపారు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఆనం రామనా రాయ ణరెడ్డికి ధన్య వాదాలు తెలిపారు నెల్లూరు జిల్లాలో ఆనం కుటుంబం ఎంతగానో అభివృద్ధి చేసింది వెంకటగిరిలో ముఖ్యంగా ఆయన మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న గా మున్సిపల్ కార్యాల యాన్ని రైతుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగు గంగ నీటిని చెరువులకు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారని వెంకటగిరిలో ఎక్సైస్ పోలీస్ స్టేషన్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లాంటివి ఆయన కృషితోనే మంజూరు అయ్యాయని తెలిపారు తన 53 జన్మదిన వేడుకలకు. వెంకటగిరి నియోజక వర్గంలోని.ప్రజా ప్రతిని ధులను, వైసీపీ నాయకులను, కార్యకర్తలను, తన అనుచరులను, శ్రేయోభి లాషలను, అభిమానులను "మీడియా ద్వారా ఆహ్వానం పలికారు.

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ముని కృష్ణయ్య

విశాలాంధ్ర- సత్యవేడు: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సత్యవేడు మండలం పాలగుంటకు చెందిన డాక్టర్ సత్యవేడు ముని కృష్ణయ్య నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం తిరుపతి పార్టీ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి నియామక పత్రాలను అందజేసినట్టు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా డాక్టర్ మునికృష్ణయ్య మాట్లా డుతూ తనకు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమించడం మరింత బాధ్యతలను పెంచిం దన్నారు.జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన జిల్లా బిజెపి అధ్యక్షులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పైగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సన్నారెడ్డి దయాకర్ రెడ్డి విజయానికి సర్వసక్తులు ఓడ్డీ గెలిపించుకుంటామన్నారు.ఇదే స్ఫూర్తితో పార్టీ పటిష్టత కోసం,అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.

విజేతలకు బహుమతులు అందించిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా,వెంకటగిరి మండలం, బుసపాలెం గ్రామంలో సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మన డాక్టర్ మస్తాన్ యాదవ్ ముగ్గులు పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు అనంతరం పండరి భజన సాంగ్స్కృతిక కార్యక్రమాలలో గ్రామ ప్రజలతో కలిసి డాన్సులతో అలరించిన మన డాక్టర్ మస్తాన్ యాదవ్ ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ చార్టెడ్ అకౌంట్స్ చిన్న మస్తాన్ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస్, ప్రసాద్,, మనోహర్ వెంకటేశ్వర్లు కార్యకర్తలు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు,అభిమానులు పాల్గొన్నారు.

పూడిలో కలవగుంట భరత్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డిని సోమవారం పూడిలో యువత సన్మాని ంచారు. కనుమ పండుగను పురస్కరించుకుని కలవగుంట భరత్ రెడ్డి పూడి గ్రామానికి వెళ్లారు. అక్కడ యువతకు వాలీబాల్, క్యారం బోర్డు ఉచితంగా అందజేశారు. వారితో కలసి ఆయన కొంతసేపు వాలీబాల్ ఆడారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఇందులో భాగంగానే తాను యువతకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమోలో పలువురు పాల్గొన్నారు.

శ్రీ హరికోటలో సిఐఎస్ఎఫ్ జవాను ఆత్మహత్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా శ్రీహరి కోట లోని రాడార్ సెంటర్ లో చెట్టుకి ఉరివేసుకుని చతిస్గడ్ కు చెందిన చింతామణి (27) మృతి చెందిన సంఘటన సోమవారం శ్రీహరికోటలో చోటుచేసుకుంది శ్రీహరికోటలో సిఐఎస్ జవాన్ గా విధులు నిర్వహిస్తున్న చింతామణి జనవరి 10 న శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రంలో డ్యూటిలో చేరిన చింతామణి సోమవారము ఉరివేసుకుని మృతి చెందాడని పోలీసులకు సమాచారం తెలియడంతో శ్రీహరికోట ఎస్సై మనోజ్ కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

చోరీ నిందితుల అరెస్టు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఇటీవల విద్యుత్ మోటర్లు స్టార్టర్లు వైర్ల చోరీ చోటు చేసుకున్న వాటిపై రైతులు పోలీసులకు సమా చారం అందించడంతో సీఐ విక్రమ్ ప్రత్యేకించి బృందాన్ని ఏర్పాటుచేసి చోరీ నిందితులను సోమవారం అరెస్టు చేశారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మంజునాథ రెడ్డి మాట్లా డుతూ తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ ఆదేశాలతో డిఎస్పి విశ్వనాథం ఉత్తర్వుల మేరకు మండలంలో చోరీ సంఘట నలపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు, దీంతో మండలం కేంద్రం నుండి కాళహస్తి వైపుకు ద్విచక్ర వాహనంపై బొర్ర మణి 23 కారణి గంగయ్య 19 లు రెండు గోనె సంచులు పెట్టుకొని వెళుతుండగా వాహనాల తనిఖీలు సమయం ముందు వారు పోలీసుల చూసి వర్తిస్తుల సామాగ్రి ద్విచక్ర వాహనాన్ని వదిలి పారిపోయే ప్రయత్నం చేయడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా వారు మండలంలోని వెస్ట్ వత్తూరు పంచాయతీ పరిధిలోని కొత్త కండ్రిక గ్రామానికి చెందిన వారు ఇటీవల కాలంలో స్టార్టర్లు వైర్లు మోటార్లు వరుస చోరీలు జరిగాయి నిందితులను పట్టుకుని కేసు నమోదు చేసి వద్ద ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకున్న చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధుబాబు, గణపతి, నాగరాజు, కానిస్టేబుల్ రమేష్ ,ప్రభాకర్, సురేష్, నమోరంగా, రేగన్, గంగాకుమార్ లు పాల్గొన్నారు.

ఊపందుకున్న నిమ్మ ధరలు

- కిలో రూ. 30 నుండి 42

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నిమ్మ మార్కెట్ లో నిమ్మ ధరలు ఊపందుకున్నాయి. మొన్నటి వరకూ కిలో 20 లోపు ధర పలికిన నిమ్మకాయలు ఒక్కసారిగా రెట్టింపయ్యాయి. పండుగలతో మార్కెట్ కు నిమ్మకాయలు దిగుమతి కాకపోవడం, పై మార్కెట్లలో ధరలు పెరుగుతుండడంతో నిమ్మకాయలకు డిమాండ్ పెరిగింది. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ నిమ్మ ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. ఒక్కసారిగా ధరలు రెట్టింపవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ లో సోమవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్ వి. రమణయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పదవి కల్పించినందుకు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు అందుబాటులో ఉండి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాతమ్మ గుడి అధ్యక్షులు గూడూరు గోపాల్, పట్టణ ఏడో వార్డు వైసీపీ కన్వీనర్ కటకం శ్రీనివాసులు, ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు కంటేపల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాభివృద్ధికి కృషి అభినందనీయం

మాస్టర్ క్రికెట్ లీగ్ బహుమతుల పంపిణీలో ఎంపీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో క్రీడలను ప్రోత్సహిస్తూ కనుమూరు హరి చంద్రారెడ్డి ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనియమని రాబోయే రోజుల్లో కూడా ఇంకా అనేక క్రీడ కార్యక్రమాలు నిర్వహించాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి అన్నారు. గూడూరు పట్టణంలో మూడు రోజులపాటు హెూరాహెూరీగా మాస్టర్స్ క్రికెట్ లీగ్ పోటీలను నిర్వహించారు. చివరి రోజు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. విజేతగా మాజీ ఎమ్మెల్యే పాశం సునిల్ కుమార్ జట్టు నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి గురుమూర్తి హాజరై ఫైనల్ మ్యాచ్ ను వీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో విన్నర్, రన్నర్, బెస్ట్ ఫీల్డర్, బెస్ట్ బ్యాట్స్మెన్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలను ప్రోత్సహిస్తూ హరిచంద్ర రెడ్డి ఈ పోటీల నిర్వహించడం అభినందనియమని నిరంతరం పట్టణాభివృద్ధి గురించి ఆయన ఎక్కువ ఆలోచిస్తూ ఉంటారని తెలిపారు. గూడూరు పట్టణ సమీపంలోని దివిపాలెంలో రోడ్డు. సమస్య ఉందని తెలియజేశారని రోడ్డు నిర్మాణానికి ఎంపి నిధుల మంజూరు చేస్తామని రాబోయే రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఎంతో ఆనందంగా మిత్రులు కలయికతో ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలు జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంవత్సరం మా జట్టు విజయం సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు. నిర్వాహకులు కనుమూరు హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతికి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, క్రికెట్ పై ఉన్న మక్కువతో ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రతి సంవత్సరం కొత్త క్రీడాకారులు వస్తున్నారని రాబోయే రోజుల్లో కూడా ఈ పోటీలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కనుమూరు రవిచంద్ర రెడ్డి, మనపాటి రవి, దేవానంద్, నాగేశ్వరరావు, నూర్ మహమ్మద్ , కరిముల్లా, క్రీడాకారులు పాల్గొన్నారు.

పవిత్రమైన స్వర్ణముఖి నది తీరంలో పేరుకుపోయిన వ్యర్థాలు

- హిందూ ధార్మిక మండలి శ్రీకాళహస్తి కన్వీనర్ గరికపాటి రమేష్ బాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పవిత్రమైన స్వర్ణముఖి నది తీరంలో అనేక వ్యర్థములుపేరుకుపోతున్నాయని హిందూ ధార్మిక మండలి శ్రీకాళహస్తి కన్వీనర్. గరికపాటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్తిదామమైన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో అనేక తీర్థములు ఉన్నాయని, ఒక్కో తీర్థానికి అనేక విధాలైన ప్రత్యేకతలు కలవన్నారు. అలాంటి తీర్థాలలో స్వర్ణముఖి నదిలోని దివ్య కైలాస గంగ తీర్థంలో పితృదేవతలకు మకర సంక్రాంతి పండుగ రోజున తర్పణములను సమర్పిస్తే, పితృదేవతలకు ఉత్తమ గతులు కలుగుతుందని శ్రీకాళహస్తి స్థల పురాణంలో ప్రస్తావించబడినట్లు తెలిపారు. దీనిని అనుసరించి కొన్ని శతాబ్దాలుగా అచ్చట బ్రాహ్మణుల ద్వారా తర్పణముల ప్రక్రియ జరుగుతున్న దన్నారు. కార్యక్రమం పూర్తి చేయగానే వాటి యొక్క సామగ్రిని నదీ జలాలలో వదిలి వేస్తారని, అయితే ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతాలలో నదిలోనికి వెళ్లేందుకు సౌకర్యాలు లేక ఆ ప్రాంతమంతా విడిచిపెట్టిన బట్టలు, ఖాళీ చేసిన మద్యం సీసాలు, ఇతరత్రా చెత్తాచెదారాలు పేరుకుపోయి అశుభ్రతతో దర్పణాల వదిలే సమయంలో ప్రతి ఒక్కరూ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కనుక సంబంధిత శాఖ అధికారులు ఈ విషయాన్ని గమనించి నదిలోని పరిసర ప్రాంతాలను శుభ్రపరచి స్థానిక ప్రజలు, బయట ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మనోభావాలకు అనుగుణంగా సౌకర్యవంతంగా చేయగలరని పవిత్ర నదీ ప్రాంతాన్ని శుభ్రపరచగలరని హిందూ ధార్మిక మండలి కోరుతున్నదని గరికపాటి రమేష్ బాబు తెలిపారు.

పొయ్యలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర -తొట్టంబేడు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా తొట్టంబేడు మండలం పొయ్యలో సోమవారం ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ ఆధ్వ ర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మొత్తం 23 మంది పాల్గొ న్నారు. ఇందులో మొదట బహుమతి ఏ. గౌరీ, రెండవ బహుమతి వి. హరిత, మూడో బహు మతి జి. మౌనిక గెలుచుకున్నారు. విజేత లకు ఎంపీపీ నిర్మల మ్మ, మండల వైసీపీ కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు బహుమతులు అందజేశారు. పోటీ ల్లో పాల్గొన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పులి రాధాకృష్ణ, తీగల వెంకటయ్య, విజయ్ కుమార్, తులసీదాస్, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ ను సోమవారం తిరుపతిలో శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ సోమ వారం తిరుపతిలో ము స్లిం సాంప్రదాయ ప్రకారం దుశ్శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా షరీఫ్ ముస్లింలపై వైసీపీ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న దాడులు గురించి చర్చించారు. అదే విధంగా దుల్హన్ పథకం ఏ ఆంక్షలు లేకుండా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చినట్లు వివరించారు. అదేవిధంగా మైనారిటీ కార్పొరేషన్ రుణాలు, రంజాన్ తోఫాతో అనేక సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం ముస్లింలకు ఇవ్వకుండా మొండిచేయి చూపించిం దన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ముస్లింలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపుదాం

-టీడీపీ నేతలకు నారా లోకేష్ దిశానిర్దేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలువునిచ్చారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి యేటా ఆనవాయితీగా తమ స్వగ్రామమైన నారా వారి పల్లెకు కుటుంబ సమేతంగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లను శ్రీకాళహస్తి నియోజకవర్గ, తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరం రమేష్, వజ్రం కిషోర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ముక్కంటి శేష వస్త్రంతో సన్మానం చేశారు. అదేవిధంగా జ్ఞాపిక అందజేశారు. ఈ సంద ర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... ఏపీ రాష్ట్ర ప్రజలను కష్టాల కడలిలో ముంచెత్తి ముప్పుతిప్పలు పెడుతు న్న వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బారి నుంచి కాపాడుకోవడానికి తెలుగుదేశం తాను చేపట్టబోయే 'యువ గళం' పాదయాత్ర సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి వ్యతిరేక కార్యకలాపాలను, వినాశక చర్యలను ఎక్కడికక్కడ అడ్డుకోవడానికి రాబోయే రోజులలో మరింత ఉత్సాహంగా కార్యక్రమాలు చేపట్టాలని లోకేష్ బాబు తమకు సూచించినట్లు కాసరం రమేష్, వజ్రం కిషోర్ సంయుక్తంగా తెలిపారు.

అనుమానం పెనుభూతమై...

భార్యను హత్య చేసిన భర్త

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పచ్చని సంసారంలో అనుమానం చిచ్చు రేపింది. ఆ అనుమానమే పెనుభూతమై... అగ్ని సాక్షిగా పెళ్లాడిన భార్యను ఆమె భర్తే అతి కిరాతకంగా హత్య చేయడానికి కారణమైంది. పండుగ వేళ సోమవారం వేకువ జామున ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సూళ్లూరుపేటకు చెందిన చెంగయ్య (30)తో శ్రీకాళ హస్తికి చెందిన ఉమామహేశ్వరి (25)తో తొమ్మిదేళ్ల కిందట వివాహమైంది. ఈ దంపతులు చాలా కాలంగా శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు కృతిక, విఘ్నేశ్వర్ అనే ఇద్దరు సంతానం. ఉమామహేశ్వరి తల్లిదండ్రుల ఇల్లు కూడా వీరి ఇంటికి సమీపంలోనే ఉంది. చెంగయ్యకు తన భార్య ఉమామహేశ్వరి ప్రవర్తనపై అనుమానం ఉంది. ఈ కారణంగా వీరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. చెంగయ్య బేల్దారి పని చేస్తూ కుటుంబాన్ని పోషిం చేవాడు. కుటుంబ పోషణలో భర్తకు చేదోడుగా ఉండటానికి ఉమామహేశ్వరి శ్రీసిటీలో ఓ మొబైల్ కంపెనీకి వెళ్లేది. అయితే ఆమె మీద మరింత అనుమానం పెరగడంతో భర్త చెంగయ్య ఆ ఉద్యోగం ఇటీవల మాన్పించాడు. కొన్ని రోజులుగా వీరి మధ్య వివాదం బాగా ముదరడంతో ఉమామహేశ్వరి పక్కనే ఉన్న తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. అప్పటి నుంచి పంచాయతీలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగకు తన భార్యను ఇంటికి పంపాలని చెంగయ్య తన అత్త, మామకు విజ్ఞప్తి చేశాడు. పండుగకు సొంత ఊరికి వెళతామని చెప్పాడు. వారు అతని మాటలు నమ్మి ఉమామహేశ్వరిని వెంట పంపారు. పిల్లలను ఇద్దరినీ అత్తగారి ఇంటి వద్దనే ఉంచిన చెంగయ్య తన భార్యను మాత్రం ఆదివారం రాత్రి తన ఇంటికి తీసుకొచ్చాడు. అక్కడకు వచ్చిన తరువాత ఇరువురి మధ్య మళ్లీ వివాదం జరిగింది. రాత్రి బాగా పొద్దు పోయే వరకు ఇద్దరూ గొడవ పడ్డారు. ఈ వివాదం మరింత పెద్దదైంది. దీంతో ఆగ్రహానికి గురైన చెంగయ్య ఒక బలమైన కర్ర తీసుకుని ఉమామమేశ్వరి తల వెనుక భాగాన మోదాడు. దీంతో ఆమె అక్కడకక్కడే మృతి చెందింది. ఆ తరువాత చెంగయ్య ఇంటికి తాళం వేసి బయటకు వచ్చేశాడు. ఉమామహే శ్వరి సోదరునికి ఫోన్ చేసి ఈ హత్య సంఘటన గురించి చెప్పాడు. అక్కడ నుంచి నేరుగా శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసు స్టేషనుకు వెళ్లి లొంగి పోయాడు. ఉమామహేశ్వరి సోదరుడు తమ బంధువుల ఇంటికి వెళ్లడంతో... తన సోదరి హత్య గురించి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా చెప్పాడు. వారి వెళ్లి తలుపులు పగులగొట్టి చూడగా... ఉమామహేశ్వరి విగత జీవిగా కనిపించింది. ఈ హత్య వార్త తెలుసుకుని శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం ఉమామహేశ్వరి మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా పండుగ వేళ జరిగిన ఈ ఘటన ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో విషాదం నింపింది. ఉమామహేశ్వరి హత్యతో ఇద్దరు పిల్లలు, ఆమె తల్లిదండ్రులు బోరున విలపించడం చూపరుల కంట కన్నీరు పెట్టించింది.